

	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	40.6	25.0
భద్రాద్రి	40.0	22.0



భద్రాచలంలో ఐక్యతను చాటుతున్న మంత్రి తుమ్మల, సీపీఎం నాయకులు

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

- సీపీఎంతో నాది విడదీయలేని బంధం
- ఆ ఐదు పంచాయతీల కోసం అంకితభావంతో కృషి చేస్తా
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భద్రాచలంలో సీపీఎం ఆధ్వర్యంలో ఎన్నికల సభ

7



ఎర్రుపాలెం రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న భట్టి, పొంగులేటి, రఘురాంరెడ్డి

రాష్ట్రాన్ని పదేళ్లు దోచిన కేసీఆర్

- బీఆర్ఎస్, బీజేపీలు ఒకే తాను ముక్కలే..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అబద్ధాలు చెప్పటానికి కిషన్‌రెడ్డికి సిగ్గుండాలి: మంత్రి పొంగులేటి
- మధిర, ఎర్రుపాలెంలో కాంగ్రెస్ రోడ్‌షోలు

7



మధిరలో జరిగిన రోడ్‌షోలో బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు, టీడీపీ నేత రామనాథం...

మోదీ నేతృత్వంలోనే అభివృద్ధి

- నన్ను గెలిపిస్తే ఖమ్మం జిల్లా రూపురేఖలు మారుస్తా
- ఇది వరకు గెలిచిన వాళ్లు చేసింది నిల్
- బీజేపీ లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు
- మధిరలో టీడీపీ, జనసేన, ఎంఆర్‌పీఎస్ నేతలతో కలిసి రోడ్ షో

6



లోకేష్, హరీష్ మృతదేహాల పై పడి రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఎవరిది పాపం!?

- పిల్లర్ గోతిలో మునిగి ముగ్గురు పిల్లల మృతి
- మృతుల్లో ఇద్దరు సొంత అన్నదమ్ములు
- తండ్రి చేపలు పడుతుండగానే ఘటన
- మున్నేరు చెంతన జాతీయ రహదారి పనుల వద్ద దారుణం
- ఎలాంటి హెచ్చరికలు పెట్టని నిర్మాణ సంస్థ ప్రతినిధులు
- కన్నీరు మున్నీరైన మృతుల కుటుంబాలు

ఖమ్మం రూరల్, మే 9: గుండెల్ని మెలిపెట్టే విషాదం ఇది.. కళ్లెదుటే ఇద్దరు పిల్లలను కోల్పోయిన తండ్రి కడుపుకోత ఇది.. నిర్మాణసంస్థ, అధికారుల నిర్లక్ష్యానికి ప్రాణాలు మూల్యంగా మారిన దారుణం ఇది.. జాతీయ రహదారి బ్రిడ్జి పనుల్లో భాగంగా తవ్విన గోతి ముగ్గురు పిల్లల ప్రాణాలను బలిగొంది. గోతిలోని నీటిలో సరదాగా ఆడుకునేందుకు దిగిన ముగ్గురు పిల్లలు.. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు సొంత అన్నదమ్ములు కావడం, ఈ ఘటన వారి తండ్రి చెంతనే జరగడం గుండెల్ని పిండేస్తోంది. క్షణాల్లోనే విగతజీవులుగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ విషాద ఘటన... ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల పరిధిలోని నంద్యాతండా ప్రాంతంలోని మున్నేరులో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే...

ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణంలో భాగంగా ఖమ్మంరూరల్ మండలం గుదిమళ్ల పరిధిలోని నంద్యాతండా ప్రాంతంలోని మున్నేరు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 15అడుగుల లోతున పిల్లర్ గోతులు తవ్వారు. ఈ గోతుల నిండా నీరు చేరింది. ఖమ్మం మమతారోడ్డులోని రామచంద్రయ్యనగర్‌లో నివాసం ఉండే ఆటోడ్రైవర్ ఆముదాల చిరంజీవి... చేపలు పట్టేందుకు తన ఇద్దరు పిల్లలు లోకేష్ (14), హరీష్ (12)తో పాటు బానోతు గణేష్ (14) అనే బాలుడిని వెంటబెట్టుకొని ఆటోలో మున్నేరు వద్దకు వచ్చాడు. ఆయన గాలాలతో చేపలు పడుతుండగా, ముగ్గురు పిల్లలు అక్కడే ఉన్న గోతిలోని నీటిలో ఆడుకునేందుకు లోనికి దిగారు. అయితే గోతి లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక నీటిలో మునిగిపోయారు. లోపల రాళ్లు ఉండటంతో అందులోనే ఇరుక్కుపోయారు. పిల్లలు కనబడకపోవడంతో చిరంజీవి అక్కడున్న వారిని అడగ్గా.. గోతిలో దిగారని చెప్పారు. ఆందోళనతో గజ ఈతగాళ్లను పిలిపించి గోతిలో వెతికించగా, ముగ్గురు పిల్లలు విగతజీవులుగా కనిపించారు. కళ్ల ముందే పిల్లలు చనిపోవడంతో (మిగతా 7వ పేజీలో...)



హరీష్



లోకేష్



గణేష్



పోటాపోటీ హోరాహోరీ

లోక్‌సభ ఎన్నికల ప్రచార హోరు చివరి ఘట్టానికి చేరుకుంది. ఖమ్మం జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శనివారం సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటలకే ముగియనుంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోటాపోటీగా హోరాహోరీగా ప్రచారం సాగిస్తున్నాయి. సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ఆత్మీయ సమ్మేళనాలు సాగిస్తూనే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఓటర్లను ఆకర్షించేందుకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. కుల సంఘాలతోపాటు ఆయా వృత్తి సంఘాలకు కూడా ఆత్మీయ సమ్మేళనాలతో విందుల ఏర్పాటు, కానుకలు అందిస్తున్నారు. కొన్నిచోట్ల నగదు పంపిణీ కూడా సాగుతోంది.

- పతాకస్థాయికి పార్టీల ప్రచారం
- రేపటితో ప్రచారానికి తెర
- ఖమ్మం జిల్లాలో 6 గంటలకు, భద్రాద్రి జిల్లాలో 5 గంటలకు...
- చివరి ఘట్టంలో బిజీ బిజీగా అగ్రనాయకులు, అభ్యర్థులు
- రోడ్‌షోలు, సభలు, ఇంటింటి ప్రచారాల జోరు..
- సర్వశక్తులూ ఒడ్డుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- కొన్నిచోట్ల మొదలైన తాయిలాల పంపిణీ
- కుల సంఘాల వారీగా విందులు
- గుంభనంగా కనిపిస్తున్న ఓటరు

ఖమ్మం, మే 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల్లో ఇటు ఖమ్మం, అటు మహబూబాబాద్ నియోజవర్గాల పరిధిలో అభ్యర్థులు, పార్టీలు తమ అదృష్టం పరీక్షించుకునేందుకు చివరి ప్రయత్నాల్లో బిజీ అయ్యారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోసం గురువారం ఖమ్మంతోపాటు సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఖమ్మంలో కేంద్ర మాజీమంత్రి రేణుకా చౌదరి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రచారంలో పాల్గొన్నారు. రెండు జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రచార పర్వంలో పోటాపోటీగా పాల్గొంటున్నారు.

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపుకోసం అక్కడ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల గురువారం ప్రచారపర్వంలో పాలుపంచుకున్నారు. పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని కొత్తగూడెంలో బహిరంగసభ నిర్వహించారు. అలాగే సీపీఎం, సీపీఐలు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడంతోపాటు ఆయా ఆయా పార్టీల రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, వామపక్షాల నేతలు పోతినేని సుదర్శన్, భాగం హేమంతరావు తదితరులు ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు.

ఇక బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్‌కు దీటుగా ప్రచారం సాగిస్తున్నారు. ఉదయం, సాయంత్రం రోడ్‌షోలతోపాటు పార్టీ కార్యక్రమాలు, ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొంటున్నారు. గురువారం మధిర, ఖమ్మం ఖానాపురం, రఘునాథపాలెంలో రోడ్‌షోలు నిర్వహించారు. నామా నాగేశ్వరరావు విజయం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు మదన్‌లాల్, కందాల ఉపేందరరెడ్డి, వనమా వెంకటేశ్వరరావు తదితరులు ప్రచారం సాగిస్తున్నారు. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో మాలోతు కవిత విజయం కోసం మాజీ ఎమ్మెల్యేలు, కేడర్ ప్రచారం సాగిస్తున్నది. ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ కూడా ఖమ్మం, కొత్తగూడెంలో బస్సుయాత్ర నిర్వహించారు.

ఇక బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు పోటీగా ప్రచారపర్వం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా బస్తర్ మహారాజు, కాకతీయ వారసుడు కమల్‌చంద్ర భంజ్‌దేవ్ ఖమ్మంలో మూడు రోజులపాటు ఉండి పలు మండలాల్లో ఖమ్మంలో రోడ్‌షోల్లో పాల్గొన్నారు. లోక్‌సభ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూడా ఎన్డీయే కూటమిలో మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటోంది. టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాథం తదితరులు ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ఎంఆర్‌పీఎస్ కూడా బీజేపీకి మద్దతు పలికింది. స్వతంత్రులు కూడా అక్కడక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మొత్తం మీద శనివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారానికి తెర పడుతున్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ర్యాలీలు, రోడ్‌షోలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.



ఖమ్మంలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామా

ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు..

- పక్కా లోకల్ 'నామా'ను గెలిపించాలి
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ
- నగరంలో బీఆర్ఎస్ రోడ్ షో

7

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- పోలింగ్‌కు 48 గంటల ముందు చాలా కీలకం
- రేపు సాయంత్రం నుంచి సీఆర్‌పీసీ 144వ సెక్షన్
- మద్యం షాపులు కూడా బంద్
- నియోజకవర్గాల నుంచి బయటి వ్యక్తులు వెళ్లిపోవాలి
- ఎన్నికల అబ్జర్వర్ సంజయ్

6



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు, ఎన్నికల పరిశీలకులు

ఓటు ప్రాధాన్యంపై నేడు బైక్ ర్యాలీ

ఖమ్మం కలెక్టరేట్, మే 9: స్వీప్ కార్యాచరణలో భాగంగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చే బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ, ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు వినియోగించుకునేలా అవగాహన, చైతన్యం కొరకు ఈ ర్యాలీ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ ర్యాలీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నూతన కలెక్టరేట్ వద్ద ప్రారంభమై, శ్రీశ్రీ సర్కిల్, జడ్పీ సర్కిల్ గుండా పెవిలియన్ గ్రౌండ్ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ఓటేయండి ప్లీజ్...

- ఎన్నికల తర్వాత మీ సమస్యల పరిష్కారానికి కృషి
- గరిమెళ్లపాడు గ్రామస్థులకు అధికారుల బుజ్జగింపు
- 'మేము ఓటు వేయం' అంటూ గ్రామంలో ఇటీవల ఫ్లెక్సీలు
- స్పందించి తరలివచ్చిన అధికారగణం
- గిరిజనుల చైతన్యానికి పలువురి ప్రశంసలు





అధికారులతో మాట్లాడుతున్న గరిమెళ్లపాడు గ్రామస్థుడు

చుంచుపల్లి, మే 9: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కొత్తగూడెం డివిజన్ వివిధ శాఖల అధికారులు గరిమెళ్లపాడు నర్సరీ ప్రాంతాన్ని సందర్శించి గ్రామస్థులకు సూచించారు. గురువారం చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో గరిమెళ్లపాడు ప్రజానీకం పేరుతో 'మేము ఓటు వేయం' అంటూ వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో కొత్తగూడెం డివిజన్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. గ్రామస్థులతో మాట్లాడి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులమైన తమ సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కరించడం లేదని ఉపాధి కల్పించడం లేదని, అందుకే ఓటును బహిష్కరిస్తూ వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

గరిమెళ్లపాడు నర్సరీలో ఉపాధి కల్పించాలని, ఐటీడీఏలో ఉన్న భూములు తమ తాత తండ్రులవని, భూమి లేకపోయినా కనీసం ఉపాధి దొరికితేచాలని కోరారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి తమకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలన్నారు. గతంలో ఐటీడీఏ పీవో, అప్పటి జిల్లా కలెక్టర్ నివేదికలు ఇచ్చినా గాని తమకు రావాల్సిన కోట్ల రూపాయల కూలీ డబ్బుల బకాయిలను ఇప్పించే నాయకుడు గాని, అధికారులు గాని లేరని ఆవేదనను వ్యక్తం చేశారు.

ఐటీడీఏ నర్సరీలో గిరిజనులకు మాత్రమే టెండర్లు ఇవాల్సి ఉండగా గిరిజనేతరులకు ఇచ్చిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్లను గిరిజనులకు ఇస్తే గిరిజనులందరం కలిసి ఉపాధిని పొందుతామని అన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పథకం తమ కడుపును నింపటం లేదని ఆవేదన వెలబుచ్చారు. నర్సరీ పనులు మాత్రమే చేసే తాము కడియం ప్రాంతానికి వలస పోకుండా ఇక్కడే ఉపాధిని కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆదివాసీలమైన తాము వేసుకున్న గుడిసెలకు ఇంటి నెంబర్లు కేటాయించాలని కోరారు.

అనంతరం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఆర్డీవో మధు, సీఐ రమేష్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో అశోక్‌కుమార్ మాట్లాడి వారి సమస్యలను తప్పక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. నచ్చిన వారికి ఓటును వినియోగించుకోవాలని లేదు మీకు నచ్చకుంటే నోటాను ఉపయోగించుకోవచ్చని గ్రామస్థులకు సూచించారు. ఎన్నికల అనంతరం సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. దీంతో ఓట్ల బహిష్కరణను గిరిజనులు వెనక్కి తీసుకున్నారు. కాగా, గ్రామ సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు వ్యవహరించిన తీరును పలువురు ప్రశంసించారు.

లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

- ఆళ్లపల్లి మండలం, వెంకటాపురం గ్రామస్థుల తీర్మానం
- ఎంపీవో బుజ్జగించినా.. వినని గ్రామస్థులు

6

CEDAR VALLEY
INTERNATIONAL SCHOOL
A SCHOOL FOR GLOBAL LEADERS



We cordially invites you to
Mother's Day Celebrations

Join us for a special parenting event on Mother's Day. Let's come together to celebrate the incredible journey of motherhood and discover how to create lasting bonds with our children.



Topic: Art of Parenting
Venue: Park Street
Date: 11th May
Time: 6.30 to 8.30p.m.

CHIEF GUEST
Kanaka Durga. Kalidindi
Clinical Psychologist
(Australian Inst. of Professional Counsellors)

Who should attend: Parent (s) & Child
Note: Due to limited seating availability, we kindly request interested participants to complete the registration process via the provided Google Form.
Google Forms download link:
https://tinyurl.com/Harvest-School-Khm
PADMAJA ADS/ 80082 88830

లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

» ఆళ్లపల్లి మండలం, వెంకటాపురం గ్రామస్థుల తీర్మానం » ఎంపీవో బుజ్జగించిన వినని గ్రామస్థులు

ఆళ్లపల్లి, మే 9: తమ గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు, పాలకులు లిఖిత పూర్వకంగా హామీ ఇస్తేనే లోక్‌సభ ఎన్నికల్లో పాల్గొంటామని లేదంటే ఓట్లు వేయమని ఆళ్లపల్లి మండల, వెంకటాపురం పంచాయతీ గ్రామస్థులు గురువారం సమావేశమై తీర్మానిం చారు. గ్రామంలో ప్రధానంగా లక్ష్మీపురం నుంచి వెంకటాపురానికి రోడ్డు, త్రీఫేస్ విద్యుత్, గ్రామంలో తాగునీరు, సెల్‌ఫోన్‌టవర్, అంతర్గత సీసీరోడ్లు, డ్రైన్లు, వెంకటాపురం నుంచి తుమ్మలగూడెం వరకు, వెంకటాపురం నుంచి సింగారం మీదుగా బుసురాయి వరకు రోడ్డు, అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, పోడుభూముల్లో అటవీశాఖతో ఇబ్బందులు ఇలా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 13న జరగబోయే మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయబోమని గ్రామస్థులు తీర్మానించుకున్నారు. గతంలో తమ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామిలు ఇచ్చి ఓట్లు వేయించుకుని


ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న గ్రామస్థులు

గద్దెనెక్కిన పాలకులు సమస్యలను మర్చిపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

● అధికారుల మాట వినని గ్రామస్తులు

వెంకటాపురం గ్రామస్తులు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తెలుసుకున్న ఎంపీవో శ్రీనివాస్, ఆర్ఎస్ బుల్లిబాబు, కార్యదర్శి సతీష్ గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో సమావేశమై ఓటు విలువలపై, అవగాహణ కల్పించారు అయినపట్టికి గ్రామస్తులు అంగీకరించలేదు.

సమన్వయంతో ప్రచారం నిర్వహించండి: తుమ్మల


నాయకులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

దమ్మపేట, మే 9: ఎన్నికల సమయం దగ్గరపడిందని మద్దతు నిచ్చే అన్నిపార్టీలతో సమన్వయం చేసుకుంటూ అన్ని గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గండుగులపల్లిలో ఆయన నివాసంలో తుమ్మలను దమ్మపేట, అశ్వారావుపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసారు. తుమ్మల మాట్లాడుతు అశ్వారావుపేట నియోజకవర్గంలో అత్యదిక మెజారిటి సాదించేందుకు ఎమ్మె ల్యే జారే ఆదినారాయణతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలంటే ప్రత్యర్థి పార్టీలు పోటిలో బయపడే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు గెలుపు కృషి చేయాలన్నారు. ఎన్నికల అనంతరం అభివృద్ధిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించుకొందా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చటం జరుగుతుందని ఓటర్లకు నాలుగు నెలలో చేసిన అభివృద్ధి నేరవేర్చిన హామీలను ప్రచారం చేయాలన్నారు. తుమ్మలను కలిసిన వారిలో బండి బాస్కర్, కోటగిని బుజ్జిబాబు , కాసాని నాగప్రసాదు, మన్నెం అప్పారావు తదితరులు వున్నారు.

మా మామను గెలిపించండి

» కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డికి మద్దతుగా కోడళ్ల ప్రచారం
» ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న పొంగులేటి , వెంకటేశ్ కుమార్తెలు


పెద్దమునగాలలో ఓట్లు అభ్యర్థిస్తున్న పొంగులేటి, వెంటేశ్ కుమార్తెలు

కొణిజర్ల, మే 9: కోడళ్లమైన మమ్మల్ని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నా రఘురాంరెడ్డి, ఎంపీగా గెలిపిస్తే మిమ్మల్ని కూడ ఎంతో ప్రేమగా చూసుకుంటారని, ఆయనను గెలిపించాలని కోరుతూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె స్వప్నిరెడ్డి, వెంకటేష్ కుమార్తె ఆశ్రిత మండలంలోని పెద్దమునగాలలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేసి సేవచేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రచారంలో వారితో పాటు రఘురాంరెడ్డి చిన్నకుమారుడు అర్జున్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేను ఉంటే పార్లమెంట్.. లేకుంటే ఖమ్మం

» బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా
» ఆశీర్వదించండి అండగా ఉంటా
» మధిరలో ఎన్నికల ప్రచారం


మధిరలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

మధిరటౌన్, మే 9: లోక్‌సభ ఎన్నికల్లో గెలిపిస్తే ఐదేళ్లపాటు అండగా ఉంటానని బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కోరారు. గురువారం ఉదయం 6 గంటలకే మధిరలో ఆయన జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ట్యాంక్‌బండ్ వద్ద వాకర్స్‌ని, చెరువు వద్ద స్విమ్మర్స్‌ని ఆ తరువాత కూరగాయల మార్కెట్‌తో పాటు పలు అపార్ట్‌మెంట్ల అసోసియేషన్ వారితో పాటు పట్టణంలో పలువురు ప్రముఖులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఐదేళ్లుగా ఖమ్మం ఎంపీగా తాను జిల్లాకు జాతీయ రహదారులు, విద్యాసంస్థలతో పాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయించానని తాను ఉంటే పార్లమెంట్, లేకపోతే ఖమ్మంలో ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నానని మరోసారి అవకాశం ఇస్తే అందుబాటులో ఉంటూ జిల్లా అబివృద్ధికి పాటు పడతానని తాను పక్కా లోకల్ అని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, బిఆర్ఎస్ రూరల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రావూరి శ్రీను, కనుమూరి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, అరిగె శ్రీను, సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, సోషల్ మీడియ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్, యూత్ అధ్యక్షుడు కూన నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై. వి. అప్పారావు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీసీలకు సముచితస్థానం

ఖమ్మంకార్పొరేషన్: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీసీలకు సముచితస్థానం లభించిందని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఒక ప్రయివేట్ హోటల్‌లో ఏఎంసీ మాజీచైర్మన్, కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నామా మాట్లాడుతూ ముదిరాజ్‌లతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకొని, వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని నామా విమర్శించారు. ముదిరాజులతో సహా బీసీల సమస్యల పై తాను పార్లమెంట్‌లో ఎన్నోసార్లు ప్రస్తావించానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మదుసూదన్, ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్. కిషోర్‌బాబు, పిట్టల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నామా తనయుడి ప్రచారం

దమ్మపేట: ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతు నామా తనయుడు పృథ్వీతేజ్ దమ్మపేట మండలంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కారం, దిబ్బగూడెం, రాచూరుపల్లి, తాళ్లమడ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తో కలిసి పృథ్వీతేజ్ ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు వద్ద ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో సొసైటి చైర్మన్ జోగేశ్వరరావు, దిశాకమిటి సభ్యులు గారపాటి సూర్యనారాయణ, అంకత మహేశ్వరరావు ములకలపల్లి జడ్పీటీసి సున్నం నాగమణి, వగ్గెల పూజ, మాజీ సర్పంచులు రూప్‌సింగ్, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మని ప్రజలు: వద్దిరాజు, తాతా

ఖమ్మంకార్పొరేషన్: పార్లమెంట్‌కు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మటంలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో వారు మోసపోయినట్లు తెలుసుకున్నారన్నారు. రాష్ట్రంలో 13 ఎంపీ సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో అనుకూల వాతావరణం ఉందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, అత్యధికంగా ఓట్లు వేసేలా చూడాలని వద్దిరాజు, తాతా మధుసూదన్ కోరారు.

ఐదు నెలల్లోనే ఐదు గ్యారంటీల అమలు

» ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తా » కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి


మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

తల్లాడ, మే 9: ఖమ్మం ఎంపీగా తనను గెలిపిస్తే జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని కుర్నవల్లి, పినపాక, తల్లాడ, మల్లవరం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదునెలల కాలంలో ఐదు గ్యారెంటీలను అమలుచేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు మరింత ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల సహకారంతో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చుదిద్దుతానన్నారు. సీపీఎం, సీపీఐ మిత్రపక్షాల సహకారంతో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ సాధించేందుకు కార్యకర్తలంతా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. సభల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపు ఖాయమైందని, సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషిచేయాలన్నారు. రఘురామిరెడ్డి, మట్టా రాగమయి, ముమ్మా విజయ్‌బాబులను కుర్నవల్లిలో కోలాట సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, సీపీఎం జిల్లా నాయకులు మాచర్ల భారతి, మాదినేని రవి, తాతా భాస్కర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు కాంగ్రెస్ అండ

ఆత్మీయసమ్మేళనంలో రఘురాంరెడ్డి

ఖమ్మంసంక్షేమవిభాగం: ముస్లిం, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉందని, ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి హామి ఇచ్చారు. గురువారం ఖమ్మంనగరంలోని తుమ్మల గడ్డ మసీదు సెంటర్‌లో ముస్లిం, మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కర్ని పరిచేయటం చేసుకొని వారికి అండగా నిలిస్తానని ఆప్యాయంగా పలకరించారు. నాయకులు మియాబాయ్ ఆధ్వర్యంలో రఘురాంరెడ్డిని సన్మానించారు.

ప్రశాంత ఎన్నికలకు చర్యలు తీసుకోండి

» ఎన్నికలకు చివరి 72 గంటలు కీలకం » సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జి. కోల్టే

ఖమ్మం కలెక్టరేట్, మే 9: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో చివరి 72 గంటలు చాలా కీలకమైందని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జి కోల్టే సూచించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు చరణ్‌జీత్ సింగ్, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకరనంద్ మిశ్రాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్‌లో చేపట్టాల్సిన చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. ఖమ్మం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందు చాలా కీలకమన్నారు. మైకులు, డీజేలు నిషేధించాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని శనివారం సాయంత్రం 6 గంటలకు ముగించాలని తెలిపారు. ఐదుగురితో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకోవచ్చన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. కరపత్రాలు, పోస్టర్ల పంపిణీ చేయవద్దన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో జిల్లా వ్యాప్తంగా సీఆర్‌పీసీ 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. అప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులపై ప్రచార ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ఉంచవద్దన్నారు. లౌడ్‌స్పీకర్లను వాడొద్దన్నారు. నియోజకవర్గంలో బయట వ్యక్తులు కూడా వెళ్లిపోవాలన్నారు. అన్ని లాడ్జీలు, హోటళ్లు కళ్యాణమండపాలు, అతిధిగృహాలను తనిఖీలు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి 48 గంటల ముందు నుంచి మద్యం షాపులను మూసివేయాలన్నారు. ప్రింట్ మీడియాలో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎంసీఎంసీ కమిటీ అనుమతి పొందిన యాడ్ లు మాత్రమే ప్రచురించాలన్నారు. ఎక్సైజ్ శాఖ మద్యం నియంత్రణకు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మే 13న పోలింగ్ లో పాల్గొని ఓటు వేయాలని కోరుతూ బల్క్ ఎస్ఎంఎస్ లు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తిచేసినట్లు ఆయన అన్నారు. స్వచ్ఛ ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారంతో ఓటర్లలో చైతన్యానికి చర్యలు చేపట్టామన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నటు ఈ వాహనాలను పోలింగ్ కేంద్రం కారిడార్ వరకు అనుమతిం చాలన్నారు. మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం జారీచేసిన అథారిటీ పాసులు ఉన్నవారికి పోలింగ్ కేంద్రం లోకేషన్‌కి అనుమతించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో, రిసిప్షన్ కేంద్రం ఖమ్మం శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేశామన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ల లో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రలోభాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన పై దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సిఐఎస్ఎఫ్ అధికారులు మల్కీత్ సింగ్, మనోజ్ కుమార్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మధు, ఏఎసీపీలు, డిఎస్పీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం కాంగ్రెస్ గారడీ

» ఇల్లెందు రోడ్ షోలో బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి కవిత

ఇల్లెందు/ఆళ్లపల్లి/గుండాల, మే 9: అసెంబ్లీ ఎన్నికల్లో గ్యారంటీల పేరిట హామీలు ఇచ్చి మోసగించిన కాంగ్రెస్ కు లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని.. బీఆర్ఎస్ ను గెలిపించుకోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. ఇల్లెందులో గురువారం రాత్రి ఎంపీ అభ్యర్థి కవిత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు షో జరిగింది.


ఇల్లెందులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లో విఫలం అయిందనీ. గ్యారంటీ ల గారడీ చేసి ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు. అభ్యర్థి కవిత మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేయకుండా అసత్య ఆరోపణలు చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మానుకోటలో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తులు అడ్డుకోలేవన్నారు. ఇంకా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ. బీఆర్ఎస్‌నాయకులు దిండి గాల రాజేందర్. సిలివెరు సత్యనారాయణ. జే కే శ్రీనివాస్. మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.. గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు రోడ్డు షో జరిగింది.

ఆళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారుగుర్తుపై వేసి తనను గెలిపిస్తే మీకు ఐదేళ్ల ఒకఅక్క, చెల్లిగా తోబుట్టువుగా ఉంటానని మహబూబబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం ఆళ్లపల్లి మండలం, పెద్దూరులో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహరావు సమక్షంలో జడ్పీటీసీ నివాసంలో బీఆర్ఎస్ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు.

గుండాల: ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి జరగదని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం గుండాల మండల కేంద్రంలో ముఖ్యకార్య కర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడారు.

పేదల రిజర్వేషన్లతో కాంగ్రెస్ చెలగాటం

» బీజేపీ మహబూబాబాద్ అభ్యర్థి సీతారాం నాయక్ » ఇల్లెందులో రోడ్‌షో

ఇల్లెందు/భద్రాచలం మే 9 : ప్రతిపక్ష హోదా కూడా దక్కనిస్థితిలోవున్న కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద యువత రిజర్వేషన్లతో ప్రాణాలతో చెలగాటమాడుతుందని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలపై


ఇల్లెందులో ప్రచారం నిర్వహిస్తున్న సీతారాంనాయక్

పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేయాలని మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారామ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని, నిరుద్యోగ యువతి, యువకుల్లో భయందోళనలు సృష్టించి ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తుం దన్నారు. పార్లమెంట్‌లో రాజ్యాంగాన్ని మార్చటం, రిజర్వేషన్లు తొలగించటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను అన్ని వర్గాల ప్రజలు ఓట్ల ద్వారా తిప్పి కొట్టాలని కోరారు. సమావేశంలో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వెంకటనారాయణ, ఖమ్మం కార్పొరేటర్ సత్యనారాయణ, జిల్లా నాయకులు గోపిక్రిష్ణ, సంజీవరెడ్డి, పూణ్యానాయక్ పాల్గొన్నారు.

రోడ్డు షోలో బీజేపీ నేతలు సీతారాంనాయక్, పొంగులేటి

ఇల్లెందు రిజర్వేషన్‌లు రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు వర్గవైషమ్యాలు రెచ్చగొడుతన్నారని బీజేపీ కేంద్ర కమిటి నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌లు ఆరోపించారు. ఇల్లెందులో గురువారం బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాంనాయక్ భారీ రోడ్డు షో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, వెంకటనారాయణ, సత్యనారాయణ, నాళ్ల సోమసుందర్, గోపికృష్ణ, సంజీవరెడ్డి, సుందర్‌నాయక్, శ్యాంసుందర్, మాదవ్ పాల్గొన్నారు.

భద్రాచలం: కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం కొలువు తీరనున్న తరుణంలో మహబూబాద్ ఎంపీ అభ్యర్థిగా తరపున పోటీ చేస్తున్న తనకు ఓటేసి ఆశీర్వదించి గెలిపిస్తే చిరకాలంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి డా. అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. భద్రాచలంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు.

మోదీ నేతృత్వంలోనే అభివృద్ధి

మధిర/కారేపల్లి, మే 9: మోదీ నేతృత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తెలిపారు. గురువారం ఆయన మధిర, కారేపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా వినోద్‌రావు మాట్లాడారు. నన్ను గెలిపిస్తే నమ్మకంగా పనిచేసి అన్ని సమస్యలు పరిష్కరించి జిల్లాను అభివృద్ధి పధాన నిలుపుతాన్నారు. గురువారం రాత్రి మధిరలో జరిగిన రోడ్ షోలో తెలుగుదేశం, జనసేన, ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఇంతకాలం మీరు గెలిపించిన నేతలు గర్వించే దగ్గ పని ఒక్కటన్నా చేశారంటే అదీ లేదు. ఇప్పుడు దేశ ప్రతిష్టను ప్రపంచస్థాయిలో ఇనుమడింపజేసిన ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ దేశవ్యాప్తంగా దూసుకుపోతుందని ఖమ్మం నుంచి కూడా బీజేపీని గెలిపిస్తే జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మధిర ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అండర్‌బ్రిడ్జి సమస్య, మడుపల్లి-మధిర మధ్య వైరానదిపై రోడ్డు కం బ్రిడ్జి, మధిరలో సింహపురి, నవజీవన్, హౌరా, గౌతమి ఎక్స్‌ప్రెస్‌ల హాల్టింగ్‌కు ఇప్పటికే ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాపై మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని తనను గెలిపిస్తే జిల్లా సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్లి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబులాగే ప్రధాని మోదీ మచ్చలేని నేతని ప్రపంచంలో దేశాన్ని అగ్రబాగాన నిలపాలంటే మోదీని బలపర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావును అన్ని పార్టీలో బలపర్చడం జరుగుతుందన్నారు. ఏపీలో అరాచక పాలనను అంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీకి బీజేపీ పూర్తి సహకారం ఇస్తుందని అలాగే తెలంగాణలోనూ బీజేపీ అభ్యర్థుల విజయానికి తెలుగుదేశం కార్యకర్తలంతా కలిసి అరమరికలు లేకుండా కలిసి పనిచేయాలని సూచించారు. ఇంకా ఎంఆర్‌పీఎస్ నాయకులు సునీల్, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు ఏలూరు నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.


కారేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి తాండ్ర

ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తా: తాండ్ర

కారేపల్లి: ఖమ్మం ఎంపీగా తనను గెలిపిస్తే జిల్లా ప్రజల మధ్యనే ఉండి ప్రజాసేవ చేస్తానని తాండ్ర వినోద్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన కాకాతీయ వంశస్థులు మహారాజు కమల్ చంద్రభంజ్‌దేవ్‌తో కలిసి రోడ్డు షో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేందర్ మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలంటే ఖమ్మం నుంచి వినోదరావును గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రంలో బీజేపీ నాయకులు శ్యామ్ రాథోడ్, కృష్ణరాథోడ్, అజ్మీర వీరన్న, కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, దనసరి శ్రీనివాస్, భూక్య సుజాత, టీడీపీ నాయకులు పోలూరి రామారావు, మంగీలాల్, పలువురు మాజీ సర్పంచ్‌లు బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ నుంచి బీజేపీలో పలువురు మాజీ వార్డుసభ్యులు, వివిధ పార్టీలకు చెందిన వారు చేరారు. వారందరికి నాయకులు పార్టీ జెండాలు కప్పి ఆహ్వానించారు.

ఓటర్లకే అసలు పరీక్ష



● అసెంబ్లీకి, లోక్‌సభకు మారిన రాజకీయ పరిస్థితులు
● ఆలస్యంగా బీజేపీకి మద్దతు ప్రకటించిన టీడీపీ
● ఎటూ తేల్చకోలేకపోతున్న ఆ పార్టీ ఓటర్లు
● అభ్యర్థులు, పార్టీల విషయంలోనూ భిన్నాభిప్రాయలు
● డైలమాలో ఓ సామాజికవర్గం ఓటర్లు
● ఇదీ ఖమ్మం లోక్‌సభ స్థానంలో రాజకీయ చిత్రం

వైరా, మే 9: ఏ ఎన్నికలైనా సాధారణంగా పోటీలో ఉన్న అభ్యర్థులకు పరీక్షగా మారతా యి. కానీ ఈ లోక్‌సభ ఎన్నికలు మాత్రం ఖమ్మం లోక్‌సభ ని యోజకవర్గంలో అభ్యర్థుల కంటే ఓటర్లకే పరీక్షగా మారాయి. ముఖ్యంగా కమ్మ సామాజికవర్గం ఓటర్లు డైలమాలో పడిపోయారు. ఖమ్మం ఎంపీ ఎన్నికల్లో మొదటిసారి ఆ సామాజికవర్గం ఓటర్లు సంకట స్థితిని ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనే ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో అత్యధికంగా కమ్మ సామాజికవర్గం ఓటర్లు ఉన్నారు. ఇక్కడ సుమారు 2,15,000 మంది ఆ సామాజిక వర్గం ఓటర్లు ఉన్నట్లు సమాచారం. తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఈ సారి ఖమ్మం నుంచి సీపీఎం, సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన మద్దతుతో బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోదరావు బరిలో నిలిచారు.

అయితే ఖమ్మం ఎంపీ స్థానంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి కమ్మ సామాజిక వర్గం నుంచే అభ్యర్థి ఉంటారని అంచనా వేశారు. కానీ చివరి నిమిషంలో వారి అంచనాలు తప్పాయి. రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో ఒక్కచోట కూడా తమ సామాజికవర్గానికి పోటీ చేసే అవకాశం లభించలేదు. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం కమ్మ సామాజివర్గ నేతనే బరిలోకి దించింది. అలాగే ఎన్డీఏ కూటమిలో భాగంగా ఏపీలో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తుండగా ఆ పొత్తు ధర్మం తెలంగాణలోనూ పాటించాలని ఖమ్మం ఎంపీ స్థానంలో బీజేపీ అభ్యర్థికి టీడీపీ మద్దతు ప్రకటించింది.

గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు పార్టీ నాయకత్వం నుంచి ఆదేశాలు లేకపోయినా కాంగ్రెస్ విజయం కోసం టీడీపీ శ్రేణులు కృషి చేశాయి. ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత జరిగిన నిరసనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన కొన్ని వ్యాఖ్యలను టీడీపీ శ్రేణులు జర్ణించుకోలేకపోయాయి. దాంతో జగన్‌కు మద్దతుగా ఉంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భావించి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించారు. అయితే ఇది అసెంబ్లీ ఎన్నికల వ్యవహారం కాగా ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో ఆ పరిస్థితి పూర్తిగా మారింది.

●కేంద్రంలో 'ఇండియా' కూటమికి వ్యతిరేక కూటమి అయిన 'ఎన్డీయే'లో జనసేనతోపాటు టీడీపీ కూడా చేరింది. ఈ పొత్తులో భాగంగా ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేస్తున్నాయి. అయితే తొలుత తెలంగాణలో బీజేపీ నాయకత్వం జనసేన, టీడీపీ శ్రేణులను కలుపుకొని వెళ్లేందుకు ప్రయత్నాలు చేయకపోవడంతో ఆ రెండు పార్టీల వారు అంటీముట్టనట్లుగానే ఉండిపోయారు. కానీ ఏపీలో తాజా రాజకీయ పరిణామాలతో బీజేపీ నేతలు అక్కడ ఎన్డీఏ కూటమిని బలోపేతం చేసే చర్యలు చేపట్టడంతో తెలంగాణలోనూ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించని టీడీపీ ఏపీలో మాదిరిగానే ఇక్కడా ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించింది. అయితే ఈ ప్రకటన ఆలస్యమైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

●ఇప్పటికే ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ మద్దతు కోరారు. అయితే మిత్రధర్మానికి కట్టుబడి ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ అభ్యర్థి వినోద్‌రావుకు టీడీపీ మద్దతు ప్రకటించింది. ఈ ప్రకటనతో పార్టీ పరంగా ఉన్న డోలాయమానం తొలగిపోయినా ఆ పార్టీ ఓటర్లు మాత్రం చాలావరకు సందిగ్ధ స్థితిలోనే ఉన్నట్లు చర్చ జరుగుతోంది. వీరిలో చాలా వరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే రేవంత్‌రెడ్డికి లోపాయికారిగా అండగా ఉంటారా.. అనే చర్చ జరుగుతోంది. అదే జరిగితే టీడీపీ ఓటర్లలో చీలిక వచ్చే అవకాశముంది.

●ఇక ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా తమ సామాజికవర్గం వాడిగా భావిస్తూ కొంతమంది సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఇటీవల ఓ కమ్మం సం ఘం నాయకుడు తాము కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ఇచ్చిన ప్రకటనను కొందరు వ్యతిరేకించారు. కానీ ఇదే సమయంలో ఏపీలో మళ్లీ జగన్ ప్రభుత్వమే అధికారంలోకి వ స్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల చేసిన ప్రకటన తో నామాకు సానుకూలంగా ఉన్న టీడీపీలోని కొంతమంది ఓటర్లు మళ్లీ వ్యతిరేకులుగా మారారనే ప్రచారం జరుగుతోంది.

●ఇకపోతే అధికార పార్టీనుంచి తమ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థి లేనందున ప్రతిపక్షంలో ఉన్న నామాకు మద్దతు ఇవ్వాలని కొంతమంది సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తుండడంతో కమ్మ సామాజికవర్గ ఓటర్లలో కొంత గందరగోళం నెలకొంది. అయితే కాంగ్రెస్ తమ సామాజికవర్గానికి చెందిన వారికి రాజ్యసభ సీటుతో పాటు మంత్రి పదవి, మూడు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చినందున ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో సామాజికవర్గం పరంగా కాకుండా పార్టీపరంగానే ఓట్లేసేందుకు మరికొంతమంది మొగ్గుచూపుతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

- సీపీఎంతో నాది విడదీయలేని బంధం
- ఆ ఐదు పంచాయతీల కోసం అంకితభావంతో కృషి చేస్తా
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

భద్రాచలంలో సీపీఎం ఆధ్వర్యంలో ఎన్నికల సభ

భద్రాచలం, మే 9: ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ విజయంతోనే సాధ్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై పచ్చి అబద్ధాలతో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనుల పట్ల బీజేపీ వివక్ష చూపుతోందని ఆరోపించారు. నూతన పార్లమెంట్ భవన శంకుస్థాపనకు నాటి రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌ను, అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠకు ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. భద్రాచలంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్నికల సభ నిర్వహించారు.

ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన రాజకీయ జీవితానికి సీపీఎంతో విడదీయలేని బంధం ఉందన్నారు. సత్తుపల్లిలో తాను తొలిసారి బరిలో నిలిచినప్పటి నుంచి భద్రాచలం అభివృద్ధికి కృషి చేసిన సమయంలోనూ నాటి ఎమ్మెల్యేలు కుంజాబొజ్జి, సున్నం రాజయ్యలతో తనకున్న అనుబంధాన్ని తుమ్మల గుర్తు చేసుకున్నారు. మతతత్వ బీజేపీని ఓడించేందుకు వామపక్షాలు కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నాయన్నారు. ప్రధాని మోదీ తన స్థాయి మరిచి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏపీలో విలీనమైన ఐదు పంచాయతీలు తిరిగి భద్రాద్రిలో కలిపేందుకు అంకితభావంతో కృషి చేస్తామన్నారు. ఖమ్మం మహబూబాబాద్, లోక్‌సభ అభ్యర్థులను వామపక్షాలు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల సహకారంతో బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు.

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన మూడు దశల పోలింగ్‌లో బీజేపీకి ఎదురుగాలి వీస్తోందన్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిస్తే బీజేపీకి మిగిలేది గుండుసున్నానే అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

భద్రాచలం నియోజవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 300మంది బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సభలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, తోటకూర రవిశంకర్, ఎస్ఏ రసూల్, యశోద రాంబాబు పాల్గొన్నారు.

మా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

- టీడీపీ ఖమ్మం నియోజకవర్గ నేతలతో మంత్రి పొంగులేటి


టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం మామిళ్లగూడెం, మే 9: గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఈ లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ మద్దతు తెలిపి విజయానికి సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణలు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 13 జరగనున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయము రఘురాం రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈసమావేశానికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డేంవిజయ్, జిల్లా నాయకులు మండిపూడి శ్రీనివాసరావు, నగర ప్రధాన కార్యదర్శులు ప్యారిస్‌వెంకన్న, గుండె పిన్ని నాగేశ్వరావు, నాగండ్ల మురళి, కటిక నారాయణ, వాసిరెడ్డి భాస్కర్‌రావు, మేకల సత్యవతి, కందిబండ నరసింహారావు పాల్గొన్నారు.

భద్రాద్రి కరకట్ట పటిష్ఠతకు కృషి : మంత్రి తుమ్మల


రామాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

భద్రాచలం, మే 9: భద్రాద్రివాసులకు శాశ్వత వరద ముంపు నుంచి రక్షణ కల్పించేందుకు కరకట్ట పటిష్ఠతతో పాటు సుందరీకరణకు త్వరలో శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలంలో గురువారం రంగనాయకుల గుట్టపై ఉన్న సీతా నిలయానికి వచ్చి అక్కడ నుంచి ఆలయం, మాడ వీధులు, కరకట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముందుగానే స్లూయిస్‌ల లీకేజీలు లేకుండా చేయడంతో పాటు అవసరమైన మోటార్లను ముందుగానే సిద్ధం చేసేలా అధికారులకు సూచిస్తామన్నారు. అలాగే రామాలయం చుట్టూ మాడ వీధుల అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, ఎస్ఏ రసూల్, తోటకూర రవిశంకర్, యశోద రాంబాబు పాల్గొన్నారు.

చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా

కొణిజర్ల, మే9: రైతులు చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా అన్నారు. గురువారం మండలంలోని చిన్నగోపతి, పెద్దమునగాల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో ఎంత కూలీ పడుతుందని, ఎన్ని గంటలకు పనులకు వస్తున్నారని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకోవాలని ఉదయం ఆరుగంటలకే పనులకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్‌డీవో శిరీష, ఏపీడీ శ్రీనివాసరావు, ఎంపీడీవో రోజారాణి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: గ్రామీణ ప్రాంతాల్లోని వనరులను వినియోగించుకోవాలని గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రత్యేక కమిషనర్ షఫీవుల్లా తెలిపారు. గురువారం తిరుమలాయపాలెంలోని ఎస్సీ కాలనీలో వినయోగంలో లేని భవనాలను పరిశీలించారు. ఈభవనంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్‌కు ఉపయోగించుకోవాలని సూచించారు. తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్ మండలంలో సేకరించిన ప్లాస్టిక్‌ను సేకరించి వాటిని రీసైక్లింగ్ యూనిట్ ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీడీ శిరీష, ఎంపీడీవో శేషాద్రి, ఎంపీవో రాజేశ్వరి, ఏపీడీ వెంకటరాజు, ఏపీవో నర్సింహారావు, టీఏలు వెంకటేశ్వరావు,మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణ కోసం కాంగ్రెస్‌కు ఓటు

- మళ్లీ మోదీ వస్తే.. ఇక ఎన్నికలుండవు
- రాజ్యాంగాన్ని ఎత్తేసి నియంత పరిపాలన
- కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 9: కేంద్రంలో మూడోసారి మోదీ నినాదంతో మతోన్మాద బీజేపీ ఎన్నికల ప్రచారం చేస్తోందని, మళ్లీ మోదీ వస్తే రాజ్యాంగాన్ని ఎత్తేసి, ఎన్నికలను రద్దు చేసి నియంత పరిపాలన చేస్తారని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని, కాంగ్రెస్‌కు వేసే ఓటు దేశ రక్షణకే అని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి పిలుపునిచ్చారు.

సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డులో నిర్వహించిన కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి ఎన్నికల ప్రచార ఆత్మీయ సమ్మేళనంలో రేణుకాచౌదరి ప్రసంగించారు. ఒక రాజ్యసభ సభ్యురాలిగా కాకుండా ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా మీ ఇంట్లో బిడ్డగా చెపుతున్నా.. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి వేసే ప్రతి ఓటు దేశ రక్షణ కోసమే అని ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని ఎన్నిక చేయటం కోసమే అన్నారు. భవిష్యత్ తరాల కోసం ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

భారతదేశంలో గతంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలకు తేడా ఉందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు మనుధర్మశాస్త్రానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు మధ్య జరుగుతుందన్నారు. కొన్ని వర్గాల ప్రజల రిజర్వేషన్లను తొలగించే కుట్ర బీజేపీ చేస్తోందని, అందుకే బహిరంగంగా ఎన్నికల ప్రసంగాల్లో రిజర్వేషన్ల తొలగింపు ప్రస్తావన చేస్తున్నారని ఆరోపించారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాలపాటు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను ఏర్పాటు చేసి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగులుతుందని ఇప్పటివరకు అమలు చేయలేదని మూడోసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని ఆరోపించారు.

కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే స్థానిక ప్రజలతో కలిసి ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, అన్ని ప్రాంతాల అభివృద్ధి చేస్తానన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మిర్చి యార్డును తరలించాలని ప్రయత్నాలు జరిగితే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయటంతో మిర్చియార్డు తరలింపు నిలిచిపోయిందన్నారు.

సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్, బేబీ స్వర్ణకుమారి, నాయకులు యాత్ర శ్రీనివాసరావు, తుశాకుల లింగయ్య, భూక్యా శ్రీనివాసరావు, యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పదేళ్లు ఇష్టంగా దోచిన కేసీఆర్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


మధిరలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

మధిరటౌన్/ఎర్రుపాలెం, మే 9: పదేళ్ల పాలనలో కేసీఆర్ ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని దోపిడీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. అడ్డగోలు పాలనతో ప్రజలపై రూ.7లక్షల కోట్ల అప్పు మోపిన కేసీఆర్ ఇటీవల ఖమ్మంలో పర్యటించి కాంగ్రెస్ వచ్చిన మూడు నెలల్లోనే రాష్ట్రం సర్వనాశనం అయిందని చెప్పి మళ్లీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశాడని విమర్శించారు. మధిరలో గురువారం రాత్రి ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశ సంపద కార్పొరేట్ శక్తుల పాలుకాకుండా కాపాడేందుకే రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా సుదీర్ఘ పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. దేశ సంపదను కాపాడాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని కేసీఆర్ ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేస్తానని కల్లబొల్లి మాటలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు. 'మధిర అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే మధిర' అని మరోసారి చాటేలా రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని భట్టి కోరారు.

అబద్దాలు చెప్పటానికి కిషన్‌రెడ్డికి సిగ్గుండాలి: పొంగులేటి

ఈ రోడ్‌షోలో పాల్గొన్న రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రం గత పదేళ్లలో రాష్ట్రానికి రూ.తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అబద్దాలు చెపుతున్నాడని విమర్శించారు. అలా అబద్దాలు చెప్పడానికి ఆయనకు సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. రాష్ట్రం నుంచి గత పదేళ్లలో రూ.27లక్షల కోట్లు పన్నుల రూపంలో చెల్లిస్తే రూ.తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చామని ఎలా చెబుతున్నాడని ప్రశ్నించారు. ఖమ్మం నుంచి రఘురాంరెడ్డిని గెలిపిస్తే మధిరతో పాటు జిల్లా అభివృద్ధి బాధ్యతలు జిల్లాలోని ముగ్గురు మంత్రులం తీసుకుంటామన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ఖమ్మం సమగ్ర అభివృద్ధికి పాటుపడతానని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డీసీసీబీ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరావు, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరావు, సీపీఐ నాయకులు జితేందర్‌రెడ్డి సూరంశెట్టి కిషోర్, కోట రాంబాబు, మల్లాది వాసు, ధనికుమార్, రమణగుప్త తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలు ఒకేతాను ముక్కలే..

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకతాను ముక్కలేనని, ఆ ముక్కలు వేరుగా ఉన్నా వాటి స్వభావం, లక్ష్యం ఒకటేనని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి విమర్శించారు. ఎర్రుపాలెం రింగుసెంటర్‌లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలో వారు మాట్లాడుతూ ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎర్రుపాలెం మండలాన్ని సాగర్ రెండోజోన్‌లోకి మార్చుతున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వైరా, మే9: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తాటిపూడి గ్రామ శివారులో చోటు చేసుకుంది. మండలంలోని జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ నజీర్ (35) వైరా నుంచి ద్విచక్రవాహనంపై నజీర్ జింకలగూడెం వస్తుండగా వెనక నుంచి లారీ తాటిపూడి వద్ద వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

శతాధిక వృద్ధురాలు ..


వీరమ్మ

అశ్వాపురం, మే 9: మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు యంపల్ల వీరమ్మ(100) గురువారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందింది. వీరమ్మ కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. ఈనేపథ్యంలో ఎండవేడిమికి తట్టుకోలేక తెల్లవారుజామున మృతి చెందింది. ఆమెకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు...

- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పాల్వంచ పోలీసులు

పాల్వంచ, మే 9: అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్త, సహకరిస్తున్న అత్తలపై పాల్వంచ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ పట్టణ పరిధిలోని కేఎస్‌పీ రోడ్డులో నివాసముంటున్న లావుడ్యా ఇంద్రజ కుమార్తె పవిత్రను భద్రాచలం అశోక్‌నగర్ కాలనీకి చెందిన కొమరపు సాయికుమార్‌తో 2023 సెప్టెంబర్ 7నలో వివాహం జరిపించింది. వివాహ సమయంలో పవిత్ర పుట్టకతోనే మూగ, చెవిటి అని తెలిసి ఇష్టపడి వివాహం చేసుకున్నాడు. పెద్దలు కుదిర్చిన ఈ వివాహ సమయంలో రూ.రెండున్నర లక్షల నగదు, ఆరు తులాలు బంగారం, ద్విచక్ర వాహనం, రూ.5 లక్షల విలువైన ఇంటి సామాగ్రిని అత్తవారికి అప్పగించింది. 16 రోజులు వారి దాంపత్యం సజావుగానే సాగింది. కానీ ఆ తరువాత పవిత్ర భర్త సాయికుమార్, అత్త స్వప్నలు అదనపు కట్నం తెమ్మంటూ ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించసాగారు. అనంతరం 2024 ఏప్రిల్ 9న వారు ఆమెను పాల్వంచలోని పుట్టింటికి తీసుకొచ్చి వదిలి పెట్టారు. అదనపు కట్నం తీసుకురాకుంటే వస్తే చంపేస్తామని బెదిరించారు. అత్తారింట్లో జరిగిన విషయాలన్నీ ఆమె సైగల ద్వారా తన తల్లికి చెప్పింది. దీంతో వారు పెద్దమనుషులను ఆశ్రయించినా ఫలిత లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పవిత్రను అదనపు కట్నం కోసం వేధించడమే కాక కులం పేరుతో దూషించినందుకు సాయికుమార్, అతని తల్లి స్వప్నలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ బానాల రాము తెలిపారు.

ఫోర్జరీ సంతకంతో రుణం

- తప్పును గుర్తించి రుణం రికవరీ చేసిన అధికారులు

ఇల్లెందురూరల్, మే9: ఓ డ్వాక్రా సభ్యులు గ్రుప్‌లో ఉన్న సభ్యురాలు అందుబాటులో లేదని, ఆమె ఫోటోను మార్ఫింగ్ చేసి, ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి రుణం పొంది అధికారులకు అడ్డంగా దొరికిపోయిన సంఘటన మండలంలో ఇందిరానగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. ఇల్లెందు మండలం ఇందిరానగర్‌కు చెందిన శ్రీఆంజనేయం మహిళ పొదుపు సంఘం సభ్యులు సుదిమళ్ల ఎస్‌బీఐ నుంచి రూ.15 లక్షల బ్యాంకు రుణం పొందారు. గ్రూప్‌లోని 10మంది సభ్యులు ఉండగా, ఒక సభ్యురాలు బతుకుదెరువు కోసం వేరే ఊరికి వలస వెళ్లింది. ఈ క్రమంలో రుణం పొందేందుకు ఆమె ఫోటోను గ్రూప్ ఫొటోలో మార్ఫింగ్ చేసి పొందుపరచడమే కాకుండా, ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి రుణం పొందారు. సంఘం సభ్యులు తీసుకున్న రుణంలో బ్యాంకు అధికారులు గత అప్పు కింద రూ.7.5లక్షలు కట్ చేసి మిగతా సొమ్మును సభ్యులకు ఇచ్చారు. కాగా ఆ సొమ్ము పంపకాల్లో మహిళల మధ్య తేడాలు రావడంతో అసలు విషయం బయటపడింది. ఈ విషయం బ్యాంకు, సెర్ప్ అధికారులకు తెలవడంతో బ్యాంకు అధికారులు గ్రూప్ సభ్యులను పిలిచి మందలించారు. మహిళా గ్రూప్‌పై చీటింగ్ కేసు పెడతానని హెచ్చరించారు. గ్రూప్ సభ్యులు తీసుకున్న రూ.7.5లక్షలు రుణం రికవరి చేశారు. మిగతా రుణం వెంటనే చెల్లించాలని బ్యాంకు అధికారులు సెర్ప్ అధికారులకు సూచించారు.

మత్తు మందు స్ప్రే చేసి బంగారు గాజుల అపహరణ

తల్లాడ, మే 9: ఒంటరిగా మహిళ మొఖంపై మత్తు మందు స్ప్రే చేసి బంగారు గాజుల అపహరణ చేసిన సంఘటన తల్లాడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తల్లాడకు చెందిన మహిళ నేరెళ్ల రాధిక ఇంట్లో ఒంటరిగా కూర్చోని ఉండగా, ఇంటి వెనుక వైపు నుంచి గుర్తు తెలియని దొంగ లోపలకు ప్రవేశించాడు. రాధిక మొఖంపై మత్తు మందు స్ప్రే చేసి, ఆమె స్పృహ కోల్పోవడంతో చేతికి ఉన్న రూ.1.05లక్షల విలువైన మూడు బంగారు గాజులను అపహరించుకుపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ బి.కొండల్‌రావు తెలిపారు.

ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు

చర్ల, మే 9: ఛత్తీస్‌గఢ్ పోలీసులు అమలు చేస్తున్న లాల్‌వర్రాట్ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మావోయిస్టులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రకటించడంతో మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతున్నారు. తాజాగా గురువారం సుకుమా జిల్లా పోలీసుల ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు.

వీరిలో ఇద్దరిపై 16 (ఒక్కొక్కరిపై రూ.8 లక్షలు) లక్షలు, మరో నలుగురిపై రూ.20(ఒక్కొక్కరిపై రూ.5లక్షలు) లక్షల రివార్డు ఉన్నట్లు డీఐజీ అరవింద్‌రాయ్, ఎస్పీ కిరణ్ చవాన్, ఏఎస్పీ నిఖిల్‌డీఎస్పీ ఉత్తమ్ ప్రతాప్ తెలిపారు. ఈ ఆరుగురు మావోయిస్టుల్లో భార్య భర్తలు ఉన్నారు. కాగా గత కొన్ని రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ అడవులు కాల్పుల మోతలతో దద్దరిల్లి పోతున్నాయి. మావోయిస్టుల కోసం కేంద్ర బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో లాల్‌వర్రాట్ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు సుమారు 160మంది మావోయిస్టులు లొంగిపోయారు.

ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు...

- కాంగ్రెస్ సర్కారుది అసమర్థ పాలన
- పక్కా లోకల్ 'నామా'ను గెలిపించాలి
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ


ప్రజలకు అభివాదం చేస్తున్న నామా నాగేశ్వరరావు

ఖమ్మం కార్పొరేషన్, మే 9: బీఆర్ఎస్ రోడ్‌షోలకు, కేసీఆర్ బస్సుయాత్రలకు వస్తున్న ఆదరణ, స్పందన చూస్తుంటే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని అర్థం అవుతున్నదని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. నామా గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఎన్ఎస్‌పీ కాలువ నుంచి ఖానాపురం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నామా, మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో కలిసి రోడ్‌షో నిర్వహించారు.

ఈ రోడ్‌షోలో నామా మాట్లాడుతూ కాంగ్రెస్ అసమర్థపాలనను ఎండగట్టాలన్నారు. మాజీముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులు, మాజీమంత్రి కేటీఆర్ సహకారంతో మంత్రిగా పనిచేసిన పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మంను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మంలో తాగునీరు కూడా ఇవ్వలేకపోతున్నదన్నారు. ఎంపీగా రెండుసార్లు పనిచేసిన కాలంలో ఎంపీల్యాడ్స్ నిధులు అత్యధికంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధికి కేటాయించానని నామా పేర్కొన్నారు. తనను తిరిగి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పక్కాలోకల్ అని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరో మనకెవరికీ తెలవదన్నారు. రోడ్‌షోలో డీసీసీబీ, సుడా మాజీచైర్మన్లు కూరాకుల నాగభూషయ్య, బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతిరెడ్డి, కూరాకుల వలరాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: బీఆర్ఎస్ అభ్యర్థి నామా

ఖమ్మం సంక్షేమ విభాగం: కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గిరిజన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదని, గిరిజనులు ఓట్లు మాత్రం కాంగ్రెస్‌కు కావాలని, సంక్షేమ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ప్రశ్నించారు. మంచుకొండలో గురువారం రాత్రి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో నామా ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రఘునాథపాలెం మండలాన్ని తాను దత్తత తీసుకొని రూ.వందల లక్షలతో అభివృద్ధి చేశానని, కానీ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మాత్రం ప్రజలు అన్యాయం చేశారని అయితే వడ్డీతో సహా ఇప్పుడు నామా నాగేశ్వరరావుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు అందరివాడని ఆయనను గెలిపించాలని కోరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వీరునాయక్, వైస్ ఎంపీపీ గుత్తా రవికుమార్ పాల్గొన్నారు.

పాపం మూగజీవాలు..


మృతి చెందిన గేదెలు

పాల్వంచ/కొణిజర్ల, మే9: ఉమ్మడి జిల్లాలో గురువారం వేర్వేరు ఘటనల్లో 13గొర్రెలు, మూడు మేకలు, ఎనిమిది గేదెలు మృత్యువాత పడ్డాయి. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో గురువారం సాయంత్రం పిడుగుపడి 13 గొర్రెలు, మూడు మేకలు మృతి చెందాయి. పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీకి చెందిన పెద్దిరాజు తనకున్న 30 గొర్రెలు, మూడు మేకలను బిక్కుతండా శివారులోని అటవీ ప్రాంతానికి మేత కు తీసుకెళ్లాడు. సాయంత్రం అకస్మాత్తుగా ఈదురుగాలులతో వర్షం రావడంతో వెంగళరావు సమీపంలోని చెట్టు కిందకు వెళ్లాడు. అదే సమయంలో అతడికి కొద్ది దూరంలో గొర్రెల మంద ఉన్న ప్రాంతంలో పిడుగుపడింది. దీంతో 13 గొర్రెలు, 3 మేకలు మృతి చెందాయి. దాంతో బాధితుడు ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయడంతో పాల్వంచ రూరల్ ఆర్ఐ హచ్చు విచారణ చేసి నివేదికను కార్యాలయానికి పంపించా రు.

మరో ఘటనలో గాలిదుమారానికి తెగిపడ్డ విద్యుత్ వైర్లకు తగిలి ఖమ్మం జిల్లాలో ఎనిమిది గేదెలు మృతి చెందాయి. కొణిజర్ల మండలం గద్దలగూడెం గ్రామానికి చెందిన గెట్టు అప్పారావు, ఎలగల శ్రీను, కంచర్ల బసవయ్య, గుడిపుడి రాజేశ్వరరావు, నరసింహారావులకు చెందిన గేదెలను రోజువారీగానే మేతకు వదిలారు. ఆ గేదెలు పొలాల్లో మేసుకుంటూ సరిహద్దులోని ఏన్కూర్ మండలం ఆరికాయలపాడు పరిధిలోని ఓ రైతు పొలం వైపు వెళ్లాయి. అయితే బుధవారం వచ్చిన ఈదురుగాలులతో ఆ చేలో విద్యుత్ ఎల్‌టీ లైన్ తెగిపడగా అటు గా వెళ్లిన ఆ గేదెలు విద్యుత్ వైర్‌కు తగిలాయి. దాంతో 8 గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న బాధితులు ఘటనా స్థలానికి చేరుకొని చనిపోయిన గేదెలను చూసి విలపించారు. చనిపోయిన గేదెలు ఒక్కొక్కటి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుందని బాధితులు వాపోయారు. పొలాల్లో వైర్లు తెగిపడి ఉంటే విద్యుత్ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం వల్లనే తమ గేదెలు మృతి చెందాయని విద్యుత్ అధికారులపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన నష్టానికి తమకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏన్కూర్ మండలం విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలుపుతామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై బాధితులు కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌తో పాటు పశువైద్యాధికారికి, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఎవరిదీ పాపం!?

(5వ పేజీ తరువాయి)


గణేష్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి

చిరంజీవి షాక్‌కు లోనయ్యాడు. విషయం తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబ సభ్యులు, మరో బాలుడు గణేశ్ తల్లిదండ్రులు వచ్చి శవాలపై పడి బోరున విలపించారు. మృతుల్లో బానోతు గణేష్‌ది స్వస్థలం రఘునాథపాలెం మండలం రాంక్యాతండా. గణేశ్ తండ్రి మరణించడంతో తల్లి ఖమ్మం మమతారోడ్డులో ఉం టూ కూలినాలి చేసుకుంటూ బతుకుతోంది. కాగా, ఇద్దరు కొడుకులను కోల్పోయిన చిరంజీవి స్వగ్రామం ఏన్కూరు మండలం జన్నారం గ్రామం. ఖమ్మంలో మమతారోడ్డులోని రామచంద్రయ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ చిరంజీవి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బతుకుదెరువు కోసం ఖమ్మం వచ్చి పిల్లలను కోల్పోయామని బాధిత కుటుంబాలు రోదిస్తుండడం అందరినీ కలిచివేసింది. మృతుల్లో గణేశ్, లోకేశ్ 8వ తరగతి చదువుతుండగా, హరీష్ ఆరో తరగతి చదువుతున్నాడు. మృతదేహాలను వెలికితీసిన తర్వాత పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నదులు, వాగుల్లో నిర్మాణ పనులు చేసేటప్పుడు అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తగిన రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. కనీసం అక్కడ హెచ్చరిక బోర్డులు, గోతులవద్ద రెడ్ రిబ్బన్ ఏర్పాటు చేసినా పిల్లలు ఈతకు దిగే సాహసం చేయకపోయేవారని పలువురు పేర్కొంటున్నారు. కాగా జరిగిన సంఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.


బాధిత కుటుంబాలను ఆదుకోవాలి :సీపీఐ

ఖమ్మం కలెక్టరేట్ : ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల వద్ద పిల్లర్ గోతిలో పడి మృతిచెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సీపీఐ నాయకులు బాగం హే మంతరావు, పోటు ప్రసాద్, ఎస్‌కె జానీమియా పరిశీలించి పిల్లల కుటుంబసభ్యులను పరామర్శించారు. లోకేష్, హరీష్‌ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మీ సీపీఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్‌గా ఏఐటీయూసీలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని, గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందినా కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటోందని, అతనిపై ఆశలు పెంచుకుందన్నారు. ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారిని ఆదుకోవాలని కోరారు.

మట్టి తోలకాలపై పోలీసుల దాడి


మట్టి పనులను అడ్డుకుంటున్న రైతులు

సత్తుపల్లిరూరల్, మే9: చెరువులో అనుమతులు లేకుం డా మట్టి తవ్వకాలు సాగిస్తుండగా ఆయకట్టు రైతులు అ డ్డుకున్న సంఘటన గురువారం సత్తుపల్లి పట్టణంలో చో టుచేసుకుంది. పట్టణ శివారులోని వేశ్యకాంతల చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా కొద్ది రోజులుగా మట్టి తవ్వకాలు, తోలకాలు సాగిస్తుండగా ఆయకట్టు రైతులు పనులను అడ్డుకుని ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఎక్స్‌కవేటర్‌ను స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్లతో డ్రైవర్లు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



వలకు చిక్కిన 20 కేజీల చేప



చేపతో మత్స్యకారుడు శ్రీకాంత్

చింతకాని,మే9: మత్స్యకారులకు 20 కేజీల చేప లభ్యమైంది. మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న చెరువులో శుక్రవారం మత్స్యకారులు చేపట వేట నిర్వహించారు. వలకు 20 కేజీల చేప చిక్కింది. భారీ చేపను మత్స్యకారులు బయటకు తీసి సుమారు రూ.3 వేలకు విక్రయించారు. 8సంవత్సరాల అనంతరం చెరువులో నీరు అడుగంటటంతో భారీ చేపలు వలకు చిక్కుతున్నట్లు వారు తెలిపారు.

పోలింగ్ విధులు సమర్థంగా నిర్వహించాలి

జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకుడు, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్

ఖమ్మం కలెక్టరేట్, మే 9: ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలుతమ విధులను సమర్థంగా నిర్వర్తించాలని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బృందాల అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి విజయనిర్మల, సహాయ జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు మదన్‌గోపాల్ పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్‌ను గెలిపించాలి

ముదిగొండ, మే9: జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ కోరారు. గురువారం ముదిగొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో యాదవసంఘం సమావేశంలో ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో యాదవుల నుంచి డీడీలు కట్టించుకొని గొర్రెలు పంపిణీ చేయకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు పోతురాజు పురుషోత్తం, వాకదాని కన్నయ్య, కొట్టే శ్రీనివాస్, మీగడ శ్రీనివాస్, అచ్చయ్య, చంద్రయ్య, నరేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాన్ని ఎన్నికల్లో తిప్పికొట్టాలి

బీఆర్ఎస్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, మే9 పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలతో ఓట్ల కోసం వస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆ పార్టీ శ్రేణులను పిలుపు నిచ్చారు. గురువారం కల్లూరులో సమావేశంలో ఆయన ప్రసంగించారు. కల్లూరు పట్టణంలో శుక్రవారం సాయింత్రం 5గంటలకు నామా నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ జరగనున్న రోడ్‌షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, లక్కినేని రఘు, బొప్పన రామారావు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, బోబోలు లక్ష్మణ రావు, ఎస్ కమ్లి, పెద్దబోయన మల్లేశ్వరరావు, సిహెచ్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించింది కాంగ్రెస్సే

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

కారేపల్లి, మే9: ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని విశ్వనాధపల్లి, కారేపల్లిలో కూలీలు పని చేస్తున్న ప్రాంతాలకు స్థానిక కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం నాయకులతో కలిసి వెళ్లారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రాఘురామారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ ప్రచారంలో పగడాల మంజుల, తలారిచంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, దేవ్లానాయక్, బానోత్ రాంమూర్తి, కొండబోయిన నాగేశ్వరరావు, కె.నరేందర్, వడ్డె వెంకటయ్య, పుచ్చాకాయల శ్రీను, ముఖర్జీ, కొండలరావు, గంగరబోయిన శ్రీనివాస్‌రావు, మేదరబోని పాల్గొన్నారు.

మతోన్మాదశక్తులను ఎన్నికల్లో అడ్డుకోవాలి

సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం

ఖమ్మంసంక్షేమవిభాగం,మే9:దేశంలో మతోన్మాదశక్తులు పెచ్చుమీరుతున్నాయని వాటిని ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో అడ్డుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ కోరారు. గురువారం ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ఓటు వేయాలని కోరారు. నాయకులు బోడపట్ల సుదర్శన్, డి నాగరాజు, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సీపీఐఆధ్వర్యంలో 51వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పోటు కళావతి, సీతామహాలక్ష్మీ, జ్వాలా నర్సింహారావు, అనసూర్య ప్రచారం చేశారు.

మా మద్దతు బీజేపీకే: టీడీపీ

ఎర్రుపాలెం,మే10: మండల కేంద్రంలోగల టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండలస్థాయి విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు బీజేపీ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, అధ్యక్షుడు దొమందుల సామేలు, టీడీపీ సీనియర్ నాయకులు గూడూరు వెంకటేశ్వరరెడ్డి, గురజాల సత్యనారాయణ, గోసురామారావు, వాసిరెడ్డి శివకుమారి, బీజేపీ మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు పాల్గొన్నారు.

మా మద్దతు కాంగ్రెస్ పార్టీకే : బీసీ సంక్షేమ సంఘం

ఖమ్మంచర్చికాంపౌండ్, మే9: బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పేర్కొన్నారు. గురువారం నగరంలోనిప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని బీసీలంతా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నలమాస సుగుణ, గద్దె రాంమోహన్, వెంకట రామయ్య , కేతనబోయిన నాగేశ్వరరావు, బచ్చల పద్మాచారి పాల్గొన్నారు.

వినోద్‌రావు గెలుపునకు రుద్ర ప్రదీప్ ప్రచారం

ఖమ్మంబైపాస్‌రోడ్, మే9: బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు గెలుపుకోసం బీజేపీ సీనియర్ నాయకుడు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలోని నగరంలోని 24వ డివిజన్‌లో గురువారం ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి నారాయణరావు, జి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేష్, ప్రతాప్ నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

తిరుమలాయపాలెం, మే9: ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కోరుతూ గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిమ్మక్కపేట, కాకరవాయి, ఇస్లావత్‌తండా, రఘునాధపాలెం, తదితర గ్రామాల్లో రఘురాంరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బుద్దా వంశీకృష్ణ,నాయకులు బుద్దా కనకయ్య, గూడూరు ఉపేందర్, కొత్తపల్లి సరిత, మాజీ సర్పంచ్ సండ్ర వెంకన్న, పత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కలిసి పనిచేసి తాండ్రను గెలిపిద్దాం

ఖమ్మంరూరల్, మే9: బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావును గెలిపిద్దామని ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు భట్టు నాగరాజు పిలుపునిచ్చారు. మండలంలోని నాయుడుపేటలో గురువారం బీజేపీ, టీడీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడ సానబోయిన శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బీజేపీనాయకులు సుదర్శన్, లక్ష్మి, కోటయ్య, భాన్యానాయక్ పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం

వైరా,మే9: బీజేపీని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం మండలంలోని లక్ష్మీపురం, సిరిపురం, పూసలపాడు, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం, ఖానాపురం, గన్నవరం, కొండకొడిమ, రెబ్బవరం గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, గరికపాడు ఎంపీటీసీ మాగంటి సుందరమ్మ, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, కాంగ్రెస్, సీపీఎం నాయకులు దేవభక్తిని అర్జున్‌రావు, కొలికొండ వీరభద్రం, కొల్లా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు కృష్ణకు సంబాని నివాళి

కల్లూరు, మే 9: మండల కేందంర కాంగ్రెస్ నాయకుడు తేళ్లూరి కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు సంబాని చంద్రశేఖర్ గురువారం శాంతినగర్‌లో గల కృష్ణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు పెద్దబోయన దుర్గాప్రసాద్, మాజీఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మరసకట్ల రాధకృష్ణ పాల్గొన్నారు.

ప్రచార హోరు.. చేరికల జోరు

జిల్లావ్యాప్తంగా మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు కార్యకర్తలు హస్తం గూటికి..

తల్లాడ, మే9: మాజీ ఎంపీపీ కొంపల్లి రాము తన అనుచరులతో బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. తల్లాడ మండలం నారాయణపురంలో గురువారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ సమక్షంలో చేరారు.మండలంలోని మంగాపురంలో కూడా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. బిల్లుపాడు, కొత్తవెంకటగిరి గ్రామాల్లో దయానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయ కులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి:మండలంలోపలువురు బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ ముఖ్యఅనుచరుడు రవీందర్‌రెడ్డి, సీతారాంపురం మాజీ సర్పంచ్ ఉండం ఈశ్వరమ్మ, అనేక మంది వార్డుసభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు.

కాంగ్రెస్‌లో వంద కుటుంబాల చేరిక

వైరా: మండలంలోని గన్నవరం గ్రామంలో గురువారం బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీ యరమల సౌజన్య సహా వంద కుటుంబాలవారు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు యరమల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోరె వెంకటేశ్వర్లు, శీలం కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, కోరె సత్యనారాయణ, షేక్.మీరా, బలవంతం కృష్ణ తదితర ముఖ్యులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతరాములు, నాయకులు కట్ల రంగారావు, దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, పొదిల హరినాథ్, కట్ల సంతోష్, నాగరాజు, పమ్మి అశోక్, బోళ్ల గంగారావు, గుగులోతు రాము, పల్లపు కొండలు, యన్నం వెంకటకోటారెడ్డి, పొట్టపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కందాళ ముఖ్య అనుచరులు

రాజుపేట ఎంపీటీసీ,ఆత్మ చైర్మన్ చేరిక...

కూసుమంచి: పాలేరు మాజీఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రధాన అనుచరుడు ఆత్మ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రాజుపేట ఎంపీటీసీ సభ్యుడు మోదుగు వీరభద్రంతో పాటు మరికొందరు గురు వారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఇటీవల ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, పలువురు ఎంపీటీ సీలు, మాజీసర్పంచుల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలి సిందే. తాజాగా కందాళ స్వగ్రామానికి చెందిన ఎంపీటీసీ వీరభద్రం, ఆత్మచైర్మన్ బాలకృష్ణారెడ్డి, ఇంకా పలువురు కాంగ్రెస్‌గూటిలో చేరారు.

కాంగ్రెస్‌లోకి భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి జడ్పీటీసీ

ఖమ్మం సంక్షేమవిభాగం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు మేరెడ్డి వసంత కాంగ్రెస్‌లో చేరారు. గురువారం ఖమ్మంలోని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి సమక్షంలో జడ్పీటీసీతో పాటుగా ఎంపీటీసీ ముక్కెర శిరీష, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతించారు.



గన్నవరం ఎంపీటీసీ సౌజన్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



కాంగ్రెస్‌లో చేరిన మోదుగు వీరభద్రం, రవీందర్‌రెడ్డి



మాజీ ఎంపీపీ రామును పార్టీలోకి ఆహ్వానిస్తున్న దయానంద్

మతోన్మాద బీజేపీని గద్దెదించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు



మాట్లాడుతున్న సుదర్శన్

ఖమ్మంరూరల్, మే9: దేశ ప్రజలను కుల,మత, ప్రాంత ప్రాతిపదికన విభజిస్తున్న మతోన్మాద బీజేపీని గద్దెదించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. సీపీఎం, సీపీఐ బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తెల్దారుపల్లిలో గురరువారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. పదేళ్ల మోదీపాలనలో బీజేపీ అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టుతెలిపారు. తెలంగాణలోని 17లోక్‌సభ స్థానాల్లో భువనగిరిలో సీపీఎం పోటీచేస్తుందని, మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. మోదీ మరోసారి గెలిస్తే ఎన్నికలుండవని, రాజ్యాంగాన్ని చట్టాలను మారుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పచ్ సిద్దినేని కోటయ్య, నియోజకవ్గ ఇన్‌చార్జి బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, బషీరుద్దీన్, సుదర్శన్, జక్కంపుడి కృష్ణ, వెంకన్న, సుమతి, వెంకటరావు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ వైఖరిని ఖండిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్



మాట్లాడుతున్న రవి, సోమ చంద్రశేఖర్

ఖమ్మంచర్చికాంపౌండ్, మే9: బీజేపీకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ మద్దతు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాం గాన్ని అందించి బహుజనులకు రిజర్వేషన్లు, హక్కులను కలిపించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. దళితులు, గిరిజనులకు, మైనారిటీలకు హక్కులు లేకుండా చేయాలని బీజేపీ చూస్తుందన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేసిన బీజేపీని ఓడించాలన్నారు. మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందుకే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘురాంరెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్య, మహా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తపాక నర్సింహారావు, మోదుగు జోగారావు, గజ్జెల్లి మల్లిఖార్జున్, జోగు గణేష్, బొబ్బిళ్లపాటి బాబురావు పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- ఎన్టీఆర్ నగర్‌లో దారులన్నీ మురుగుమయం
- ఇటీవల ఓ మోస్తారు వర్షానికే రోడ్డెక్కిన వరదనీరు
- గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తున్న చెత్తకుప్పలు



ఎన్టీఆర్ నగర్‌లో ఇంటి వద్ద రోడ్డుపై మురుగు నీరు(ఫైల్)

సత్తుపల్లిరూరల్, మే9: అస్తవ్యస్త డ్రెయినేజీ కారణంగా నిత్యం ప్రజలు దుర్వాసనతో, రోగాలతో ఇబ్బందులు పడుతున్నా అటు పాలకులకు.. ఇటు ప్రభుత్వ అధికారులకు ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారు. వరదనీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం రూ.కోట్లలో నిధులు కేటాయిచారు. అవి పూర్తిస్థాయిలో అన్నిప్రాంతాలకు సక్రమంగా కాకపోవడంతో ప్రజలు ఇలాంటి దుస్థితికి ఎదుర్కొంటున్నారు. ఇళ్లముంగిటే మురుగునీరు ప్రవహిస్తుంటే తమ సమస్యలను పరిష్కరించే వారే లేరా అంటూ ఆకాశం వైపు చూడటం తప్పిస్తే ఏమీ చెయ్యలేని పరిస్థితిలో తాము ఉన్నామంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన ఓ మోస్తారు వర్షానికే డ్రెయినేజీల్లో వరద నీరు కాలువల్లో మాదిరిగా ప్రవహించిన పరిస్థితి స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో దర్శనమిచ్చింది.

ఓ మోస్తారు వర్షానికే రోడ్డెక్కిన వరదనీరు

సత్తుపల్లిలో చాలావరకు దశాబ్దాల క్రితం నిర్మించిన డ్రెయినేజీ వ్యవస్థ ఉంది. గతప్రభుత్వం చాలావరకు నూతనంగా నిర్మించారు. శిథిలమైన వాటిని గుర్తించి నిర్మాణాలు చేపట్టింది. శిథిలావస్థకు చేరిన డ్రెయినేజీల స్థానం నూతనంగా నిర్మించక పోవడంతో కొద్దిపాటి వర్షానికే నిండి రోడ్లపైనే వరదనీరు పారుతుంది. తాజాగా ఎన్టీఆర్ నగర్‌లో పలువీధులలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. నెలల తరమడి మురుగు తీయని కారణంగా ఆరోజు కురిసిన వర్షానికి ఇళ్లలోకి చెత్తాచెదారం చేరుతోంది. చేసేది లేక ప్రజలు ఎత్తిపోయగా మిగతా దంతా రోడ్లపైనే పారడంతో దుర్వాసన వస్తోంది. ఇప్పటికీ ఈ కంపు పోలేదు. కనీసం మునిసిపల్ అధికారులుకానీ, ప్రజాప్రతినిధులు అటువైపు చూసిన పాపాన పోలేదు.

ఎక్కడ చూసినా చెత్తాచెదారమే...

డ్రెయినేజీ వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంటే పలు ప్రాంతాల్లో మురుగు పారే పరిస్థితి లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. నెలలుగా పూడిక తీయని కారణంగా దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారుల్లో ఎటూ చూసినా చెత్తాచెదారమే దర్శనమిస్తోంది. ఎన్నిసార్లు అధికారులకు వివరించినా సమస్యను పెడచెవినా పెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు, సమీప ప్రాంత ప్రజలు ఇబ్బందులను పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. కాగా ఇదే విషయమై మునిసిపల్ కమీషనర్ మందా రవిబాబును వివరణ కోరగా ఆయన నుంచి ఎటువంటి స్పందన రాలేదు.



ఎన్టీఆర్ నగర్‌లో పొంగిన డ్రెయినేజీ, వెంకటేశ్వర టాకీస్ రోడ్‌కు వెళ్లే రహదారిలో డ్రెయినేజీలో పూడిక, కాకర్లపల్లి రోడ్డుకు వెళ్లే దారిలో మురుగు

కూసుమంచిలో గాలిదుమారం



చౌటపల్లిలో రోడ్డుకు అడ్డంగా నేలకొరిగిన చెట్లు

కూసుమంచి, మే9: మండలంలో గురువారం భారీ గాలిదుమారం వీచింది. మండలంలోని చౌటపల్లి, గైగొళ్ళపల్లి, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, గ్రామాల్లో భారీ గాలులతో వర్షం కురిసింది. దీంతో చెట్లు విరిగిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మామిడికాయలు నేలకొరిగాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు.

మిషన్ భగీరథ నీరు వృథా



మంగాపురం వద్ద పొలాల్లోకి
వృథాగా ప్రవహిస్తున్న భగీరథ నీరు

తల్లాడ, మే9: మండల పరిధిలోని మంగాపురం క్రాస్‌రోడ్డు సమీపంలో మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ పగిలి పొలాల్లోకి నీరంతా వృథాగా ప్రవహిస్తుంది. వైరా రిజర్వాయర్ నుంచి తల్లాడ మండలంలోని 12 గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సప్లయి చేసే పైపులైన్ పగిలిపోయింది. దీంతో ప్రజలకు అందాల్సిన తాగునీరు వృథాగా పొలాల్లోకి ప్రవహి స్తుంది. నీరు వృథా కావడంతో 12గ్రామాల్లోని ప్రజలకు సరిపడా తాగునీరందని పరిస్థితి నెలకొంది. ఒకవైపు వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రజలకు పైపులైన్ పగిలి వృథాగా మిషన్ భగీరథ నీరు పొలాల్లోకి ప్రవహించడం వల్ల మరోవైపు తాగునీటి ఎద్దడి తీవ్రతరమైంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పగిలిపోయిన మెయిన్ పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసరాల పంపిణీ

వైరా, మే9: మండలంలోని పాలడుగులో పేదవారికి సరుకులు సహాయం చేశారు. సహాయం చేద్దామనే వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.ఐదువేల విరాళాలతో పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సోషల్‌మీడియా ద్వారా విరాళాలు సేకరించి పేదలకు సహాయం చేసిన యువతను గ్రామస్థులు అభినందించారు.

మార్కెట్ కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఖమ్మంమార్కెట్, మే9: నగరంలోని వ్యవసాయ మార్కెట్ ట్రాలీ వర్కర్స్ విభాగంలో పని చేస్తున్న కార్మికుడు యల్లం పుల్లయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు నున్నా మాధవరావు మృతుడి కుటుంబానికి రూ. 10 వేలు అందించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాషా, రామిరెడ్డి, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న కార్మిక సంఘం నాయకుడు నున్నా

వైద్యఖర్చులకు నగదు అందజేత

వైరా,మే9: వైరాగ్రేట్ విజన్‌క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మీ ఆధ్వర్యంలోఉండ్రు శ్యాంబాబు ఆర్థిక సహాయంతో వైద్యఖర్చుల నిమిత్తం రూ.పదివేలు గురువారంఅందజేశారు. వైరాకు చెందిన రాజు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో కాపా మురళీకృష్ణ, శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ఉయ్యూరు రామకృష్ణ, బాల మహాలక్ష్మీ పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న గ్రేట్ విజన్‌క్లబ్ నిర్వాహకులు